# కాంస్యయుగ నాగరికత

1. క్రీ.పూ 4,000 సంవత్సరాల కాలంలో విలసిల్లిన నాగరికతను ఏ యుగంగా పిలుస్తారు?

జ. రాగితగరపు యుగం

2. మానవ నాగరికత ఎక్కడ ప్రారంభమైంది?

జ. మెసపటోమియా

3. మెసపటోమియా, ఈజిప్టు, సింధు నాగరికతల మధ్య సామ్యతను, సంబంధాన్ని పెంచినవి?

జ. ఆర్థిక వనరుల అవసరాలు

4. ప్రాచీన నాగరికత కాలంనాటి మానవులలో వృత్తి నైపుణ్యం పెరగడానికి కారణం?

జ. లోహాన్ని ఉపయోగించడం

5. రాతియుగ కాలంలో సాంకేతికంగా విప్లవాత్మక మార్పు రావడానికి కారణం?

జ. చక్రాన్ని కనుక్కోవడం

6. మెసపటోమియా నాగరికతలో పరిపాలనా కేంద్రాలుగా వర్ధిల్లినవి?

జ. పట్టణ దేవాలయాలు

7. మెసపటోమియా నాగరికతలో పరిపాలనా కేంద్రాల అధిపతులుగా వ్యవహరించిన పూజారులను ఏమని పిలిచేవారు?

జ. పటేశీలు

8. సుమేరియా పట్టణాల్లోని పరిపాలన కేంద్రాలను ఏమని పిలిచేవారు?

జ. జిగ్గురాత్‌లు

9. కాంస్య యుగ నాగరికతలో నగర జీవితానికి ప్రధానమైనవాడు?

జ. దేవుడు

10. ఈజిప్టు, సుమేరియా నాగరికతల కాలంలో ప్రధానంగా ఆరాధించిన దైవం?

జ. సూర్యుడు

11. నేడు అమలులో ఉన్న క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వారు?

జ. ఈజిప్టియన్లు

12. కాంస్యయుగ నాగరికతలో విస్తృత ప్రచారం పొందినవి?

జ. మూఢ నమ్మకాలు

13. ప్రణాళికాబద్ధమైన క్షేత్రగణితపు కొలతలతో పిరమిడ్లను నిర్మించిన వారు?

జ. ఈజిప్టియన్లు

SAKSHI